# పెళ్లి పందిరి

## 1

అయిదుగురమ్మాయిలు మాస్టర్ డిగ్రీలు కొట్టారు. సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్ స్కీమ్ కింద ప్రభుత్వం నుండి డబ్బు పొందారు. యేం బిజినెస్ పెడితే బావుంటుందని దసపల్లాలో అరుబయట కూచుని స్నాక్స్ తింటూ, టీ చప్పరిస్తూ చర్చించుకున్నారు. ఫాన్సీషాప్, బ్యూటీ పార్లర్, కోచింగ్ సెంటర్, కుకీస్ వండుట, ట్యూషన్స్ అలాగుర్తొచ్చినవన్నీ లిష్టువ్రాశారు, మొదట యిల్లుచూడాలి. అది మారుమూలైతే లాభంలేదు. మెయిన్ రోడ్డుమీదుండాలి. యెడి పెట్టాలి. ఒక క్లీనరు. ఇలా రాస్తూవుండగా ఒక డాక్టరమ్మా, ఒక టైపిస్టు, ఒకమెకానిక్ కూడావచ్చి వారితో కలిశారు. " కొంచెం పెద్దయిల్లు చూడాలి. టెలిఫోన్ ఆపరేటర్ శారదనవ్వుతూ అన్నది.

" మనం అనుకునీ మొదలు పెట్టిన బిజినెస్ లాభసాటిగా కనిపించేవరకూ సైడు బిజినెస్‌గా "పెళ్ళిపందిరి" అని నడుపుదాం. యెప్పుడు చాతకాకపోతే అప్పుడే మానేయచ్చు. అని శారద ప్రపోజ్ చేసింది.

తక్కిన వాళ్ళు సెకండ్ చేశారు.

టెంకాయకొట్టి విఘ్నేశ్వరుని పూజించి, టీపార్టీయిచ్చి యింటి సం వేటకి బయలుదేరారు. నిర్విఘ్నగణపతి యిల్లు చూపించాడు. అద్దె సరసంగానే వున్నది. కొళాయి, ఫానూ లైట్లూ వున్నాయి. బజారు దగ్గరే, సినిమాహాలూ, హోటల్, రెస్టారెంట్.

చిన్న మొత్తంతో వ్యాపారం మొదలెట్టారు. మధ్యహాలు లో అందమైనబల్ల పూలకుండీ. టేబిలుక్లాత్ టివి ఫోన్, ఒకవేపు స్క్రీన్‌పెట్టి, ప్రైవేట్‌రూమ్ అమర్చారు. రంగులేయించి, నేలకడిగించి, బిజినెస్ ప్రవేశం చేశారు నారీమణులు.

యెవరి బిజినెస్‌వారు రన్‌చేసుకుంటూ, పెళ్లిపందిరి బిజి నెస్ వుమ్మడిగా వుంచుకున్నారు. ఐకమత్యం, సౌహార్ద్రత కాపాడు కుంటున్నారు.

మధ్యమధ్య ఒకరినొకరు " యెట్లావున్నది బిజినెస్ ? " అని అడుగుతుండగా అందరికీ, ' పెళ్లిపందిరే ' సందడిగా వుండి రాబడి బావున్నదని తేలింది. ఇంటి అద్దె, దీపాలకీ, నీటికీ, పనిమనిషికీ పోను మిగులు కనబడుతున్నది.

ఆ ' పెళ్లి పందిరే ' యిరవైనాల్గు ఘంటలూ రన్‌చేయా లని తీర్మానించారు. వర్కర్స్‌కి, వర్కింగ్ విమెన్‌కి బడా బాబులకీ తీరిక వుండదు. వీలున్నప్పుడేవచ్చి సంప్రదించ వచ్చు, అలానడిపేప్పటికి బిజినెస్ యింకాజోరు అందుకున్నది. షిఫ్టింగ్ పద్ధతి పెట్టుకున్నారు. హాలుని యెయిర్ కండిషన్ చేయించారు. రిసెప్షనిస్టున్నది.

ఒకవాడు ఒక ముప్పైఅయిదేళ్ల మనిషివచ్చాడు నీటుగా వున్నాడు. చూడముచ్చటగా, కన్నులపండువుగా ముస్తాబై వచ్చాడు. రావటం వైద్యంకోసమే వచ్చాడు. ' పెళ్లిపందిరి ' అనే బల్ల చూశాడు వివరాలడిగాడు. అతను యన్నారై

విజిటర్స్ రూమ్‌లో వున్నాడు. అయిదు నిమిషాలకి డాక్టర్ గదిలో వున్నాడు. డాక్టరమ్మా లోనెక్ జాకట్టు పసుపు

పచ్చనిదీ, అదేరంగు శాటిన్‌బాడీస్, అదేరంగు జార్జెట్‌చీరా అదే రంగు లంగా ధరించి వున్నది. నగలేం లేవు. అందమైన తల కట్టు, ఆహ్లాదకరమైన మాటతీరు, అతన్ని ఆకర్షించాయి.

" పెళ్లిపందిరి అనే బిజినెస్ చేసేవారితో సంప్రదించా లంటే యెప్పుడు రావాలి మేడమ్ ? " అనడిగాడు.

" సంప్రదించుపేళలు అని బల్లమీద వ్రాసాపేు చదవలేదా మీకు వీలాన్నప్పుడు రావచ్చు. ఫోన్ చేయచ్చు. పెళ్లిచూపు లు యేర్పాటుచేస్తాము. మాకు వెయిటింగ్ లిస్ట్ వున్నది. మీ ఆశయాలు అభిప్రాయాలూ రాసివ్వాలి. అనుగుణంగా వుండే సంబంధం చూస్తాము వారికి ఫోన్ చేస్తాము. కాని నిశ్చయం చేయ బోయేముందు, మేము ఒక ఫిల్మ్ వి సి ఆర్ నుండి టివి మీదకెక్కించి చూపుతాము. అదిచూడాలి. తరవాత నిశ్చ యిస్తాము. " అన్నది. అతన్ని టెస్ట్ చేసి, చెప్పేదివిని ప్రిస్క్రిప్షన్ రాసిచ్చింది.

యన్నూరై ఫీజు చెల్లించాడు. డబ్బాలోవేసింది డాక్ట రమ్మ. అతను వెళ్ళిపోలేదు. సంశయిస్తూ అడిగా. మీరేమీ అనుకోకపోతే, డాక్టర్! మీకింకా సంబంధం కుదరలేదని వూహి స్తున్నాను. రిస్టువాచీతప్పితే వుంగరమున్నా కంటబడలేదు " చిన్నగా నవ్వాడు.

" పరవాలేదు. మీరు అరమరికలు లేకుండా అడిగారు. అవును. నా కింకా కుదరలేదు. తరవాత ఈ బిజినెస్ మొత్తా నికి ఫండ్స్‌వుంచి, మరొకరికి అవకాశం కల్పించాలని గూడా చూస్తున్నాము. మగవారికే పరిమితం కాదు. స్త్రీలకూఅంతే

ఆ వెయిటింగ్ లిస్టువున్నది. మీరు పిల్మ్ చూడనిదీ ఇంటర్వ్యూలే యేమి లభించదు." అన్నది.

"సారీ. థాంక్స్, ఫిల్ములు చాలావుంటాయా ? ఒకే ఫిల్మునే వచ్చే ప్రతీకాండిడేట్‌కీ చూపిస్తారా ? నొప్పించానా.?

"నాటెటాల్. అన్నీ తెలుసుకోవచ్చు."

"సపోజ్ యీ లోపల పూర్వకాలం గడిచి రిప్రొడక్షన్ యేజ్ మీరిపోతే నష్టంగదూ? "

"దానికీ రాజీపడే భాగస్వామిని, నిశ్చయించు కోవాలని మా ఆశయం."

"థాంక్స్ ఫిల్మ్ చూస్తాను. ఇష్టమే, ఇవిగో నా వివరాలు, ఆశయాలు." అనిఒకకవర్ బల్లమీదుంచాడు యన్నారై కిశోరీ.

"తుది పలుకు అంతా విఫల మైందనుకోండి. స్నేహభావంతోనే నిష్క్రమించాలి. యేవిధమైన పగా బాధా పెంచు కోరాదు."

"ఒప్పుదలే" అన్నాడు కిశోరీ.

## 2

సినిమా చూశాడు కిశోరీ. వెలవెల పోయాడు. నామీదే తీసినట్టున్నదీ చిత్రం. నన్నుగురించ వీరికెట్లా తెలుసో. యెన్నారైలై వుంటుందీ చిత్రంతీసీ కధ మాటలూ యెవరువ్రాసి వుంటారు ? తెలివి తక్కువగా ప్రవర్తించి, అమూల్యమైన స్త్రీని

కోల్పోయాను. మోసమంతా చివరకి అవగతమైంది. నాతెలివి తక్కువా అర్థమైంది. అను కున్నాడు

'మళ్లా వచ్చి నిశ్చయం చేసుకుంటా. లేకపోతే ఫోన్ చేస్తా." అని ఇంటర్వ్యూ ముగించి లేచాడు.

మరి రాలేదు కిశోర్, ఫోనూలేదు.

ఈమాటు టెలిఫోన్ ఆపరేటర్ గదిలోకి ఒకమ్మాయి వచ్చింది. ముప్ఫైయేళ్లుంటాయి. ఎట్రాక్టివ్, చురుకైన కళ్ళు. నిదానంగా మాట్లాడుతుంది.

" మీరు ఫలానావారు కావాలిఅంటే కనెక్ట్చేసి, నేనడిగిన వారిని అందించగలరని విన్నాను "

యెవరు కావాలి? అనడిగింది విశాల

'డాక్టరు నర్మదాదేవి, ప్లాస్టిక్ సర్జరీ చేస్తారు.'

పదినిమిషాలకల్లా సర్జన్ అందింది.

హలో! థియేటర్లో వున్నాను. మా టీమ్పని జరుపుతు న్నారు. మీది అర్జంటా? తర్వాత మాట్లాడచ్చా? అన్నది.

" అక్కర్లేదు మేడమ్. డిస్టర్బ్ చేసినందుకు సారీ. నేను నాముక్కుకు బాగాదెబ్బ తాకించు కున్నాను. యెలాగో సర్జరీ జరగా లన్నారుగనక. అందంగా ముక్కురూపం కావాలినాకు. ముందే అప్పాయింట్ మెంట్ పెట్టుకుంటే పని త్వరగా అవు తుందని సలహా పొందాను."

" ఓ. కే. వారానికి మూడు పర్యాయాలు నాకు ఛాన్స్

క్కిస్తారు. ఈ నర్సింగ్ హోమ్‌కి మీరు గురువారం పొద్దున్నే యేడున్నర గంటలకి రావాలి. ” అని పెట్టేసింది.

“ థాంక్యూ మేడమ్. ” అంటూ వుంచేసింది. తరవాత విశాలవేపు చూసి అందంగా నవ్వి, “ మేడం ! నేనిప్పుడే మీ “ పెళ్ళి పందిరి అనే బోర్డ్‌చే ఆకర్షింప బడ్డాను. నాకు వివరాలు కావాలి. ” అన్నది.

“ యెక్కువ లేవు సిస్టర్. నిబంధనలు టైప్ చేయించి వుంచాను “ అని పొరుగులాగి కాగితం అందించింది విశాల.

రాజేశ్వరి చదివింది. “ వీటన్నిటినీ పాటిస్తాను సిస్టర్. ఫిల్మ్ యెప్పుడు చూపిస్తారు ? ”

‘ మీ వివరాలూ, ఆశయాలూ వ్రాసివ్వాలి అపుడు మేచ్ చూస్తాము. అడిగేవారి ఫోన్ నంబర్లున్నాయి. మీకు యెప్పుడు వీలో చెపితే అప్పుడే చూపుతాము. హడావుడీ అర్జంట్ యేమీ లేవు. ’

రాజేశ్వరి తనవివరాలూ ఆశయాలూ వ్రాసియిచ్చింది.

“ సారీ సిస్టర్ ! నాకు మరొక ఎంగేజ్ మెంటున్నది. ఇపుడే ఫిల్మ్‌చూపితే చూసిపోతా, ” అని లేచింది.

“ పదండి. కాని నేనిక్కడుండాలి కనక పిల్మ్ బిగిన్‌చేసి వచ్చేస్తా. మీరు ఆఫ్‌చేసి వెళ్లచ్చు. ”

‘ అలాగే. ’ అని అనుసరించింది. ఫిల్మ్‌చూసి నవ్వు కుంటూ ఆఫ్‌చేసి వీధిలోకి రాగానే ఆటో అందింది. రాజేశ్వరి యెక్కేసింది.

మళ్లా రోజులు గడిచినై, ఆ రాత్రి పదిన్నరదాకా విశాల తన బిజినెస్ రన్ చేస్తూనే వున్నది. డబ్బు కంటబడుతూనే వున్నది. డబ్బా నిండుతున్నది. తనకు బదులుగావచ్చి బిజినెస్ చూసుకునే అమ్మాయి యివాళరాను అని ఫోన్ చేసింది.

చివరి క్లయింట్ లేవగానే విశాలలేచింది. కాని రాజేశ్వరి నవ్వుతూ లోపలికొచ్చింది. కూచోమన్నతర్వాతే కూచున్నది.

"నేను చూసిన ఫిల్మ్ వాకదే సిస్టర్. మొదటిసారి పొరపాటున, రెండవసారి గ్రిహపాటున, నేనూ భర్తా విడిపోయాము ఆ హీరోయిన్‌గూడా నావల్లేనే ఒంటరిగా జీవించలేక యె. డి. పెట్టింది. పెళ్లి చూపులనాడు చూసింది భర్తనే. సఖ్యంగా వుదాంలే అని సివిల్ మారేజ్ చేసుకున్నారు. కాని విడిపోవటం యీమారు అలవాటుగా మారింది. తేలిందేమంటే ఒకరినొకరు భరిద్దాము, సరిపెట్టుకు పోదాము అనేజ్ఞానం వారికి కలగక పెళ్ళినీ విడాకులనూ అపహాస్యం చేశారు. అంతకన్నా వూరికేనే స్నేహంగా దూరంగా వుండచ్చు. యెవరి యెఫేర్సు వారివి, అనుకుంటే ఆ లాయరు భార్యా, డాక్టరు మొగుడూ సుఖంగా, గౌరవంగా వుండేవారు అని తేలింది. జీవితాన్ని లేకిగా చేసుకున్నారు. ఫిల్మ్ విసుగెత్తకుండా నడిచింది. చాలా బావుంది. డైలాగ్స్, సాంగ్స్ బాగున్నాయి." అని వాచీ చూసుకుంటూ లేచింది.

"పెళ్లిచూపు లెప్పు డెరేంజ్ చేస్తారు?"

"సారీ నెలరోజులు పడుతుంది. విదేశం నించి వచ్చినవారు, తమపని త్వరగా కావాలని యెక్కువ పే చేశారు. హాలు ఖాళీలేదు. మీరు వూళ్లో వుంటారుగా ఫోన్ చేస్తాను."

"థాంక్స్ సిస్టర్! నాఫోన్‌నంబరిదిగో."

## 3

హాలులో ఆనాడు పెళ్ళిచూపులు జరుగుతున్నాయి. వరుడు డేకిసా అడుగులాగా ఉన్నాడు చూస్తూ రాసుకుంటూ మాట్లాడాడు.

పర్సనాలిటీ బావుంది, ప్లస్‌పాయింట్, మంచి జీవితం గడపలేదు, మైనస్ పాయింట్, స్టేటస్ ఉన్నది ప్లస్‌పాయింట్. యేజ్ బార్సైంది, నో రిప్రొడక్షన్. టు ప్లస్ పాయింట్స్ అన్ని తలెత్తాడు. వయస్సు అరవపడిలోకి వచ్చినట్టున్నది ముఖం. కణతలు నెరిసినై, నున్నగా షేవ్ చేసుకున్నా తెలుపు కనబడుతున్న గడ్డం.

ముందు మీ సంగతి చూద్దాం, మీరు యీ సంబంధం సెటిల్ చేసుకుందామని అదుర్దా పడుతున్నారా? నా వివరాలు వ్రాసిచ్చాను, నా సెలవు అయిపోవచ్చింది, తేల్చుకుని వెళ్తాను అన్నాడు నిదానంగా.

సపోజ్ మీరు కరెక్ట్‌గా వూహించారనుకుందాము. తిరుపతిలో పెళ్ళి కానిచ్చేసుకుని వెళ్ళిపోవాలన్ని మీ ఆలోచనా? అనడిగింది, గొంతు మార్దవంగా వుండి స్నేహం తెలిపింది.

అది వీలుపడదు, మీ సంగతి మధ్యవర్తి ద్వారా తెలిసింది. నేను ప్లేస్ అందుకోవాలి. మీ బంధువు, అతిధిగా వచ్చి మూడుసెలలుండవచ్చనీ, రమ్మనీ, పరీక్ష కూడా వ్రాసి వెళ్ళవచ్చనీ, జాబ్ వచ్చే అవకాశమున్నదనీ, స్టేట్స్‌కి రమ్మనీ ఆహ్వానించారు గనక, మీరూ త్వరలో స్టేట్స్ చూచి రావాలని

వెళ్ళబోతున్నారు గనక, స్టేట్స్‌కి వచ్చినప్పుడు వస్తు మీట్ కావాలి. దైవం అనుకూలిస్తే ఫుల్ ఆఫీసర్‌గా లేదా విజిటింగ్ ప్రొఫెసరుగా కుదిరి, ఎక్స్‌టెన్షన్ గూడా తెచ్చుకోవచ్చు. మెల్లిగా స్థిరపడే అవకాశం కలగచ్చు. అపుడు వెడ్డింగ్ జరుపుకుంటే యిద్దరికీ లాభిస్తుంది అని చేతులవేళ్ళు కలిపి పెట్టుకుని, కుర్చీ గిర్రున తిరిగే అవకాశం ఉన్నది గనక, అర్థచంద్రాకారంలో తిరగటం మొదలెట్టాడు.

బావుంది, సమంజసంగా ఉన్నది అని లేచింది పెళ్ళి కూతురు.

అప్పుడే లేచావేం? వేరే పనుందా? అని నవ్వటానికి ప్రయత్నించాడు పెళ్ళికొడుకు.

ఇంకా టైమ్ వేస్టు యెందుకూ? సెటిలైందిగా మాచ్. వెంటనే అబ్జక్షన్ లేవదీయకపోతే మౌనం అర్ధాంగీకారమన్న మాట, మీ సలహా ఫాలో అవుతాను అని వాకిలివేపు వెళ్ళింది.

విధిలేనట్టు ఫీలౌతూ, తిన్నని సమాధానం సరిగా రాలేదే అనుకుంటూ వరుడూ లేచాడు.

షాపింగ్ సెంటర్లో రాజేశ్వరీ విశాలా అనుకోకండా కలుసుకున్నారు. విశాలే పలకరించింది

ఇంటర్వ్యూ యెలా జరిగిందీ? వరుడు నచ్చాడా? సెటిల్ చేసుకున్నారా?

నాకా? పెండ్లికుమారులా? అని నవ్వింది.

పెండ్లికుమారులు బేహారీలాగా కనిపించాడు. నచ్చటమా? కంటికా? జలధరంలాగా వుంటాడు, అల్లనేరేడుపండు లాగా కనిపించాడు. నేను అయిష్టత వెల్లడించలేదు. ఇంకా

ఇంటర్వ్యూలు పెట్టుకుని వాటికన్న యిదే మేలనిపిస్తే, స్టేట్స్‌కి వెళ్ళి వెకిలి పట్టుకుని నీలమేఘ శరీరునితో వెడ్డింగ్ జరుపుకుంటా అని పకాపక నవ్వుతూ వెళ్ళిపోయింది రాజేశ్వరి.

## 4

బ్యూటీపార్లర్ రన్‌చేస్తున్న రేఖా ఒక జవ్వని ముఖాన్నీ కేశరాశినీ అందంగా తయారు చేస్తున్నది. కనుబొమలు దిద్దింది, జుట్టు పొడిగా యెత్తుగా వుండేట్టు చేసింది. రెడ్‌ఛీక్, లిప్‌స్టిక్ కళ్ళకు కాటుకరేకలు, కనురెప్పలమీద రంగు, జుట్టు దిద్దాక యింకా అందం వచ్చింది ముఖానికి. ఒత్తైన జుట్టు, సూటిపాపడా, సింగిణీవిళ్ళులాగా కనుబొమలు, అర్ధచంద్రాకారంలో నుదురు, చెవుల నగలు కిందికి వుండి ఆడుతూ తళతళలాడుతున్నాయి. చేతిగోళ్ళు అందంగా ట్రిమ్‌చేసి రంగు వేసింది. చేతులు మృదువుగా ఉండేట్టు తైలం రుద్దింది. అద్దం చేతికిచ్చింది.

థాంక్స మేడమ్! అని డబ్బు వందనోటు అందించింది జవ్వని మీనా. ఆమెకు బాంక్‌లో వుద్యోగం.

అన్నీ సద్దేసి బల్ల తుడిచి, నిలువుటద్దం తుడిచి డబ్బు డబ్బాలో వేసి మూసింది రేఖా.

మీ శిరోజాలు సహజ సౌందర్యం కలవి, నేను అరేంజ్ చేశానంతే, వస్తూ వుండండి అన్నది.

"నాకు" అని తల వంచుకుని నవ్వి, "పెళ్ళి పందిరి కూడా ట్రై చేయాలనుకున్నది మేడమ్. మావాళ్ళు తెచ్చే సంబంధాలు

నచ్చటం లేదు. మగపెళ్ళివారు కోరే కోరికలకూ మా నాన్న గారు తూగలేకపోతున్నారు. బోయ్ ఫ్రెండ్స్ నచ్చలేదు. వాళ్ళు మాట్లాడటమే అసభ్యంగా వుంటుంది" అన్నది మీనా.

తప్పకుండా ట్రై చేయాలి మీరు, అరేంజ్ చేస్తాము.

మళ్ళా యెప్పుడు రావాలి! అని నిలబడింది.

ఫోన్ నంబరిచ్చి వెళ్ళాలి, ఫోన్ చేస్తాము.

థాంక్స అని వెళ్ళిపోయింది మీనా.

వారం రోజులకి ఫోనందుకున్నది మీనా.

ఇవాళాదివారమే, ఐదింటికల్లా వచ్చేస్తా మేడమ్ అని పెట్టేసింది.

మందమారుతం, వాజులోని పూలగుత్తి పరిమళం విరజిమ్ముతున్నది, పెండ్లిచూపులు జరుగుతున్నాయి.

పెళ్ళికొడుకు ఆనంద్ మోడరన్ మాన్, ముప్ఫైనలభై మధ్య వయస్సు ఉండచ్చు, చక్కని పలువరుస, బాగా సభ్యత గలవానిలాగా కనబడతాడు, తాను తెచ్చి పూలగుచ్ఛం బల్లమీదుంచాడు, వేలికి రవ్వ ఉంగరం, తెల్లని మృదువైన చేయి చక్కగా అమిరిన దుస్తులు.

నాకోసం మీరు మీ అలవాట్లు మార్చుకోక్కర్లేదు, కట్టుబొట్టు, జాబ్, ఆచారాలు మార్చుకోక్కర్లేదు, మీకిష్టమైతే స్టేట్స్‌కి రావచ్చు, జాబ్ చూస్తాను లేదా బిజినెస్ పెట్టుకుందురుగాని. స్వదేశమే యిష్టమంటే, నేనే వచ్చిపోతూ ఉంటాను, మీకు యే పద్ధతిలో యిష్టమో, ఆ పద్ధతిలో పెళ్ళి జరుపుకుందాము. నేనొక్కనే విదేశంలో ఉండాల్సి వస్తే, మీకు యెలవెన్సు ఉంటుంది

మీ ఆస్తిపాస్తుల మీదగానీ, జీతంమీదగానీ నేను అధికారంగానీ, భాగంగానీ కోరను. మిమ్మల్ని గురించి వివరాలు తెలుసుకున్నాను, చాలు నాకు మనిషే ముఖ్యం. నేనెవరితోనైనా గెటాన్ కాగలను ఇంకా చెప్తున్నాడు.

తనవిజిటింగ్ కార్డ్ బల్లమీదుంచాడు. ఆనందంతో వింటూ అతని మోహనరూపం తన మనస్సులో గోడకి పఠంలాగా తగిలిస్తున్నది. మెరిసేకళ్ళతో తలూపుతూ వింటున్నది మీనా.

లేచాడు చిన్న బ్రీఫ్‌కేస్ అందుకున్నాడు.

"నాకు టైంలేదు. బాంక్‌లో అకౌంట్ ఓపెన్ చేయాలి. మీరు అబ్జెక్షన్ లేవదీయలేదు. సంశయమూ వెల్లడించలేదు. మీకు అంగీకారమే నని నేనే అనుకుంటున్నాను. రెండ్రోజుల తర్వాత యిదేటైమ్‌కి వస్తాను. మీరుపెద్దలనూ సాక్షులనుతెచ్చుకోవచ్చు. ఫైనలైజ్ చేద్దాము. ఇదే నాఅంగీకారం." అని ఆనంద మిచ్చిన సుందరుడు లేచాడు.

ఆ రోజున వేరే యెవరూ పెళ్ళి చూపులు జరుపుకోలేదు. వీరిద్దరే హాలులో వున్నారు. బల్లముందునించి లేచారిద్దరూ. వాకిలిదాకా సాగనంపి వద్దామని కూడా వెళ్ళింది మీనా, చివరి మెట్టు మీదున్నాడు పెళ్లి కొడుకు. అధాత్తుగా పోలీసు లొచ్చి బట్టేశారు. యస్సై వారంటు చూపాడు. "ప్రైజ్‌కాచ్!" అని నవ్వాడు.

నిలబడి గుమ్మాని కానుకుని వున్న, ఆశ్చర్యం భయం కలిపి కళ్లప్పగించి చూస్తున్న, ప్రతిమలాగా వున్న పెళ్ళికూతురుతో అన్నాడు.

" మేజస్ట్రేట్ ఆఫీస్‌కి రండిమేడమ్! అక్కడన్నీ విం దురుగాని. ఇక్కడే వివరించే టైం లేదు. రిమాండులో వుం టాడు పెళ్లికొడుకు. యెక్కడికీ పోనీయం. పెళ్లిజరుపు కుం దురు గాని. అప్పుడే జైలునుండి రెండుసార్లు తప్పించు కున్నాడు. ఇది మూడోసారి. ఈ సారి తప్పించుకు పోకుండా గట్టి బందోబస్తు చేస్తాం. మానియా, మోసం చేయనిది వుండ లేదు. " అని నడిపింకుకెళ్ళి జీప్‌లో కూచోబెట్టి కావలాతో వెళ్లి పోయాడు యస్సై.

రెండ్రోజులతర్వాత దినపత్రికలో పడింది. ముఖచిత్రం తో సహా వివరాలు పడ్డాయి. మొదటిసారి పెద్ద ఫర్మ్ నడుపు తున్నట్టు, తాను మేనేజరైనట్టు భ్రమ కల్పించాడు. పెళ్లి కూతురు సెక్రెటరీగా పనిచేసేదీ ప్రపోజ్‌చేశాడు. ఒప్పుకున్నది కాని యిద్దరూ మాయమైనారు. ఆదుబాయ్ హనీమూన్ వేడుక లో ఆ సెక్రెటరీని అమ్మేశాడు.

రెండోనేరం పెద్దహోటల్ ప్రొప్రైటర్‌గా వెలిశాడు అసలు అధికారి మేనమామే. హాస్పటల్లోవున్నాడు. వీడా మేనమామ కుర్చీలో వున్నాడు. రిసెప్షనిస్ట అమ్మాయి. దాన్ని బెల్లించి ప్రపోజ్ చేశాడు. సినీ ఫీల్డులో కెల్దువుగాని, యిక్కడ మగ్గి పోవాలా, నీ అందం వృధా అవుతున్నాది అన్నాడు. తనకు షేర్లున్నా యన్నాడు. కాని ఆ రిసెప్షనిస్ట్‌ని పెద్ద సిటీలో కాల్ గర్ల్‌గా పెట్టాలని ట్రైచేస్తుండగా ఆమెకంతా తెలిసి పోయింది. మహిలా సమాజ్ సాయంతో అరెస్ట్ చేయించి అంతా బయట పెట్టింది.

అంతా కుర్చీల్లో కూచుని టీ సేవిస్తున్నారు.

" నన్నేం చేసేవాడో! " అన్నది మీనా.

"ఫిల్మ్ చూపించనిదే ఇంటర్వ్యూ యిచ్చాం. అదీ పొరపాటు" అన్నారు బిజినెస్ పెట్టుకున్నవారు. తక్కిన సభ్యులూ వచ్చారు. అంతా విని చదివి నవ్వారు.

"ఫిల్మ్స్ అయిపోయాయి గదండీ. అద్దెకు తేవాలి. లేదా మనమే తీయాలి. ఇప్పుడు రసవత్తరమైన కథ లభించింది." అని నవ్వింది రమణి. ఎలక్ట్రికల్ రిపేర్స్ బిజినెస్ రన్ చేస్తున్నది.

"మా చుట్టం కామర్రాజు మన్‌హరి వున్నాడు. అతనికి చిన్న సైజు స్టూడియో వున్నది. అనుభవమూ వున్నది. అతని భార్య వీడియో లైబ్రరీ రన్ చేస్తున్నది." అన్నది శారద

"చాలా అవుతుందే, యేదో అప్పు చెల్లిస్తూ అప్పులు చేయకుండా కాలం గడుపుతున్నాం."

"నాకు మంచి రైటర్ తెలుసు ఒక ఏకాంకిక రసవత్తరంగా వ్రాయగలడు. యెక్కువ పాత్రలక్కల్లేదు. మనమే వేయచ్చు." అన్నది వాణి. ఎలక్ట్రానిక్ పరికరాలూ, బాటరీస్ బిజినెస్.

"ఇంకా ఖర్చు పెరుగుతుంది. పెళ్లిపందిరి మూసేద్దాం అన్నది శశివదన." మ్యూజికల్ యిన్స్ట్రుమెంట్సు వ్యాపారం సంగీతం వచ్చు.

"మన బిజినెస్ మనం చూసుకుందాము. ఇదొక న్యూసెన్సు. తలపట్టి పోతున్నది." సుశీల విసుక్కున్నది.

"యెలా మూస్తాం. దానిమీదే రాబడి యెక్కువ.

"ఈ ఆడవాళ్ళకు చాతగాలేదు." అని నవ్వారూ. నా కెక్కువ పని వత్తిడిలేదు. నేనుఫిల్ము తీయించితెస్తా. చౌకగా లభించే మంచి నటీ నటులు తెలుసునాకు. నిరాశ పడకడి" అన్నది డెంటిస్ట్ శ్యామల.

అందరూ లేచారు.

## 5

కొన్ని మాచెస్ సక్సెస్ కావటంతో ఉత్సాహం పుంజుకుని పెళ్ళి పందిరిమీద గౌరవం పెంచుకున్నారు సభ్యులు. వారిలో కొంతమంది పెళ్లాడి వెళ్లిపోయారు. మరొకరికి తమ బిజినెస్ అమ్మివేశారు. ఫామిలీలు యేర్పడినై

నీలవేణి బస్ కండక్టరుగా వుద్యోగం సంపాయించింది. అయిదడుగుల తొమ్మిదంగుళాలయెత్తు, పళ్లెత్తు, సినీ పరిశ్రమలో డబ్బింగ్ చిత్రాలకి గొంతు అరువిస్తాడు. సబ్ టైటిల్స్‌రాసి యిస్తాడు. అదీ వుద్యోగం. తోడబుట్టినవారు తొమ్మిదిమంది. సమిష్టి కుటుంబం. తల్లీ దండ్రీ లేరు. ఇతనేపెద్ద.

"గుడ్ మార్నింగ్!" అంటూ యెదురుగా నిలబడ్డాడు. అడుగులో హంసపాదు లాగా 'పొట్టి' అనుకున్నా అయిష్టత పైకి కనబడనీయలేదు వేణీ.

"నమస్తే! కూచోండి." అన్నది నిలబడి.

ఇద్దరూ కూచున్నారు.

'మనం ఒక చిత్రం కలిసి చూశారు. దానిని గురించి మీ అభిప్రాయం యేమిటి?' అడిగాడు రమేష్‌చంద్ర.

"అంటే వ్యాఖ్యానించాలా. నేను తెలుగు యెమ్మే, కొన్నాళ్లోక సంస్థలో వ్యాఖ్యాతగా పనిచేశాను. ఈ వుద్యోగం హుషారిస్తే, ప్రూఫ్ రీడింగ్, వ్యాఖ్యానించే పని వదిలేశా. బోర్ కొడతాయా రచనలు. ఒరిజినాలిటీ తక్కువ. ప్లాగియాలిజం యెక్కువ.' నవ్వుతూ అన్నది.

నాకసలా చిత్రం అర్థమే గాలేదు. నేను హిందీ భాషా ప్రవీణ, హిందీ నచ్చలేదు, చాలా మిశ్రిత భాష, బేటా తేరా హి పరాక్రమ్హై, అంటే యెంత హిందీ ఉన్నది. సంస్కృతం వాడితే హిందీ గొప్పదౌతుందా? ఈ చిత్రం నన్ను అవమానించటానికి తీసినట్టున్నారు. వీళ్ళకిదేం రోగం?

మీ తరహా చూస్తే, అదేం ఉద్యోగం? మానేయమనేట్టున్నారే, మానేసి మీ నవగ్రహాలకీ రెండుపూటలా ఉడకేయాలా? ఆ ఉద్యోగం నేను మాననుగాక మానను. సరదాగా ఉంటుంది. డబ్బిచ్చి యెక్కడికెళ్తారో చెపుతారు ప్రయాణీకులు.

భర్త మానేయమంటే మానేయాల్సిందే, కిక్కిరిసిన బస్సులో మగవాళ్ళ మధ్య ఒరుసుకుంటూ చిల్లరివ్వద్దూ. నేను మానేయలేదూ, ఆ పరీక్ష పేపర్లు దిద్దుతుంటే, నాకు కళ్ళవెంట నీళ్ళు వచ్చాయి, భాషను ఖూనీ చేస్తున్నారు. పేపరు మీద హిందీ పక్షి తెలుగుపక్షి అని వ్రాశారు. అదేమిటని నిగ్గదీస్తే, పరీక్ష అని వ్రాయాలండీ మరిచిపోయినా అని తడిపేలు నోటి నుండి తీసి చెరిపి అప్పుడు సరిగా రాస్తుందా స్టూడెంట్. మార్కులు వేయాలిట, ఇస్తినమ్మ వాయనం, పుచ్చుకుంటి నమ్మ వాయనం అని, వాళ్ళ పేపర్లు యీజీగా దిద్ది మార్కులేస్తే

నా పేపర్ల మీదా పడతాయట, నేను వాళ్ళ స్టూడెంట్స్‌ని తప్పిస్తే, నా విద్యార్థులూ తప్పుతారట. ఇహ విద్యాభివృద్ధి అయినట్టే అని ఆడదానిలాగా చేయి తిప్పాడు.

తక్కిన ఫామిలీ మెంబర్సూ యిలాంటి ఫూల్సేనా? నాకు పుట్టే పిల్లలూ యిలాగే బుద్ధిహీనులై ఉద్యోగాలకి తిలోదకాలిస్తారేమో అని లేచింది.

ఆలూ లేదు చూలూ లేదు కొడుకు పేరు సోమలింగమని, ఇంకా సూత్రధారణ తలంబ్రాల వరకూ రాలేదు వ్యవహారం, అప్పుడే నన్నూ పిల్లల్నీ తిడుతున్నావే, ముందు ముందు కొడతావేమో?

మీరనలేదూ పెళ్ళి కాకముందే మొగుడైపోయి ఖర్తూ మానేయమంటే మానేయాలి అని. అని బుసలుకొట్టింది వేణీ.

కొడ్తావా యేం? యెంతహంకారం మొగుడక్కర్లా?

మొగుడయేదీ మొద్దయేదీ దేహశుద్ధి చేస్తాను. మార్షల్ ఆర్ట్స్ నేర్చా, పోతున్నా, యేదీ మీ మగతనం చూపండి, నన్ను ఆపగలరేమో చూతాం.

పోతావేం? చేసుకుంటావో చేసుకోవో చెప్పిపోవాలి చేయి జారిపోతున్నదే ఆడది అని అడ్డు వచ్చాడు.

ఒక్క తోపు తోసింది వేణీ, చెప్పాలా? అర్థంగాలేదు? ఇదేనా నీ ప్రవీణ?

కిందబడిన రమేషచంద్ర లేచాడు. ఉద్యోగం మానక్కర్లా, జీతం తెచ్చి నా చేతిలో ఉంచాలి, నావాళ్ళ నెవరినీ

టికెట్ అడగ్గూడదు. వన్నెవన్నెల దుస్తులు కొన వీలులేదు అని చేతులడ్డం పెట్టాడు.

నువ్వెవరూ? నీ ధాష్టీకమేమిటీ? అని జుట్టు పట్టుకుని కొట్ట బోయింది వేణీ, సరిగ్గా సమయానికి బిల్డింగ్‌లోవారొచ్చారు. వేడుక చూడటానికీ వచ్చినవారూ కలిసి వధూవరులను విడ దీశారు.

ఇదీ పెళ్ళి పందిరి, ద్వంద్వయుద్ధం చేసే గరిడీ కాదు అని వరుని లాక్కెళ్ళి ఆటో యెక్కించారు.

మరో సంబంధం చూస్తాం రమేష్ బాబూ నిరాశపడకండి హుషారుగా ఉండాలి, బెడిసిపోతుంది, బై బై, టాటా! అని బండి నెట్టారు.

6

ఆ విధంగా, వివిధ వ్యాపారాలూ, పందిరీ జోరుగా సాగు తుండగా ఆ బిల్డింగ్‌లో ఒక భాగంలోకి పద్మావతి వచ్చింది. మానసిక వ్యాధులు కుదిర్చే ప్రేమాదేవిని సంప్రదిస్తూ, వోనాడు,

పెళ్ళిపందిరి వాడుకుంటా మేడమ్! ఫిల్మ్ చూస్తాను ఇం టర్వ్యూ అరేంజ్ చేయండి, మీకు వెయిటింగ్ లిస్ట్ ఉంటుంది. యన్నారైలు వస్తూ పోతూ ఉంటారు. నా వివరాలు మీకు తెలుసు, తరుచూ వస్తూ పోతూ ఉన్నాను అని తలవంచి నవ్వింది.

వివరాలు తెలిసే అడుగుతున్నా పద్మా! పెళ్ళి చేశారు నీకు, తల్లివైనావు, విడాకులతో అవసరమేమొచ్చింది, సరే

తీసుకున్నావు, మళ్ళా పెళ్ళెందుకు? విడాకులివ్వటానికా? అని హాస్యమాడింది ప్రేమాదేవి.

విడాకులు తేలిగ్గా లభించినై, అందుకని తీసుకున్నా, కన్నబిడ్డ నాకే చెందాడు. పరిహారాలు యిచ్చుకోక్కర్లేక పోయింది. నన్ను నేను పోషించుకోగలను, పీడ వదిలింది, మొగుడు మిడిల్ క్లాసే, రిచ్‌మాన్ననీ డబ్బంటే లెక్కలేదనీ గప్పాలు కొట్టాడు. నక్క. ఇంక ఆ పొదుపుకి అంతం లేదు. తండాలుగా వచ్చి అన్నీ కొనిపించుకుని, ఇంట్లో నదరైనవి తీసుకుపోతుంటే టాలరేట్ చేశాను. ఇంకో న్యూసెన్సు భరించాల్సి వచ్చింది. వీలున్నప్పుడల్లా వాళ్ళమ్మని తలుచుకుని తన్మయుడౌతూ నన్నూ ఆ పని చేయమంటాడు. శాస్త్రీయంగా రెండేళ్ళు వెయిట్ చేశాను. నా సంతుని నే పెంచగలను, ఇంక వాడిని భరిస్తూ పాతివ్రత్యం వెలిగించటం బుద్ధిలేని పని, స్వార్థపరుల్నీ, దొంగల్నీ పూసుకు తిరుగుతూ, పొగడుతూ దేవిరించాలిట, నావల్ల గాదు అని తలాడించింది పద్మావతి.

అదంతా బాగున్నది. మళ్ళా పెళ్ళిపందిరి వాడుకోటమెందుకూ? అడిగింది డాక్టర్.

కంపెనీ కోసం అని నవ్వింది పద్మావతి.

స్నేహితురాళ్ళుంటారే.

సంఘం ఒప్పుకోదు, గౌరవంగా చూడరు, హోమో అంటారు, సజాతి వివాహమాడింది అంటారు, నన్ను బతకనీయరు, ఈ ఆస్తి ఒకటి నా ప్రాణానికి, యెవడో ఒకడు పరిభ్రమించటం మొదలుపెడతాడు. వాడి గోడు వినలేక వాడి

విరహావస్థ చూడలేక చస్తాను. దయగా ఫ్రెండ్లీగా వుంటే వచ్చే యిబ్బంది అదే. ఒకడు అంటిపెట్టుకునుంటే కొంత రక్షణ ఉంటుంది.

అంటిపెట్టుకునుండేవాడూ విసిగించడూ, ఒక గొప్ప వ్యక్తి రోజూ ఒక సుందరాంగిని రిచ్‌విడోని చూడటానికి వెళ్ళే వాడట, పెళ్ళి చేసుకోరాదండీ, ఆ నడక తప్పుతుందిగా అని ఫ్రెండు హాస్యమాడారుట.

చేసుకోవచ్చు, కాని సాయంకాలం వాహ్యాళికి యెక్కడి కెళ్ళాలి? అదీ సమస్య అన్నాడటా గొప్పవ్యక్తి. నిన్ను కని పెట్టుకునుండేవాడూ విసిగించడూ, వాళ్ళ వాళ్ళూ రారూ, వయస్సు తక్కువేగా సీకూ, మళ్ళా కనాలేమో.

అవన్నీ అనవసరం, మీరు ఇంటర్వ్యూ అరేంజ్ చేయండి, ఆ పెళ్ళి చూపులనాడే, బెడ్డింగ్ ఉండదు. సింప్లీ బాడీగార్డ్ కం సర్వెంట్‌గా ఉండాలి, నా జీతం ఖర్చుచేయను. ఇల్లిస్తా అంతే, యెవరూ వచ్చేందుకు వీలు లేదు అని షరతులు పెడ్తా.

నీవాళ్ళు రారా? అనడూ?

వస్తారు, వాళ్ళతో మాట్లాడరాదు, యెరగనట్లుండాలని షరా అన్నది నిశ్చలంగా.

ప్రేమాదేవి పెద్దగా నవ్వుతూ లేచింది.

వాటికి ఒప్పుకునేవాడుంటాడా! అటువంటి వాడుంటాడా అసలు. ఉంటే నాకూ కావాలి, పెళ్ళిచూపులు అరేంజ్ చేస్తా అన్నది.

## 7

బిల్డింగ్‌కి రంగులు వేయించి, రిపేర్లు చేయించి ఎక్స్‌టెండ్ చేశాక, మనుషులనింకా ఆకర్షించింది. మొహాలు మారిసై గాని, అచ్చొచ్చిన బిల్డింగ్‌అనీ లాభాలు తెచ్చి పెడుతుందనీ, అద్దెలకు వస్తూనే వున్నారు. పెళ్లిపందిరి వాడుకుంటూనే వున్నారు. కలకల లాడుతూనే వున్నది. మోడరన్ ఫర్నిచర్ అమర్చారు. బిల్డింగ్ ఆవరణలో ఒక పక్కగా ఫలహారాలశాల వెలిసింది. మరోవేపు పెద్దషెడ్. దాంట్లోరెండుకార్లు అద్దెకొచ్చేసి మిలమిల మెరుస్తూ కనిపిస్తాయి.

బ్రహ్మయ్యశాస్త్రి ఒకభాగంఅద్దెకు తీసుకున్నాడు. తెల్లారు జామున బ్రాహ్మీముహూర్తంలోలేచి, కాలకృత్యాలూ జపతపాదులూ కానిచ్చి, కాశ్మీర్‌శాలువా కప్పుకుని, జరీ అంచులుగల తెల్లని ధోవతీకట్టి కూచుంటాడు. పిలక, మెళ్లో తావళం, మొహాన విభూతిరేఖలుమూడు. మనిషి స్ఫురద్రూపి, దంతాలు గట్టిగావున్నాయి. వేలికి ధర్భవుంగరం, చెవులకి కుండలాలు, ఆకర్షవంతంగా వుంటాడు.

"మంత్రోపదేశము చేయబడును. తీర్థమివ్వబడును. సాముద్రికము, వారఫలాలు, దినఫలాలు, పోయినవస్తువెక్కడున్నదీ, సంఖ్యాశాస్త్ర ముపయోగించి చెప్పబడును. జన్మనక్షత్రమిస్తే జాతకమువ్రాసి యివ్వబడును. రాశిఫలాలు, గ్రహశాంతి చెప్పబడును. సంప్రదించువేళలు, సూర్యోదయాత్పూర్వమునుండి మిట్ట మధ్యాహ్నంవరకు"

అనాడు ఒకస్త్రీ ఒకపురుషుడూ వచ్చారు. కౌమారందాటి వార్ధక్య దశలోకొచ్చారు.

ఇద్దర్నీ మర్యాద చేశాడు బ్రహ్మయ్య.

" కూచోండి యేమికావాలి, మోక్షం కావాలా ? బల్ల మీదవి చదవలేదూ ? " అని హాస్యమాడాడు.

" మోక్షంగాదు స్వామీ. " స్త్రీ సంశయిస్తూ చూసింది.

" విడిపోవాలని వున్నదా ? " అని మందహాసం చేశాడు.

" అవును. ' అని తెలిసేట్టు తల కిందికీ పైకీ వూపింది.

" దానికి నేనెందుకూ? మిమ్మల్నిద్దర్నీ పరిశీలిస్తే మాన సికంగా యెప్పుడోవిడిపోయినారని తెలుస్తున్నది. ఈ భవంతి లో పెళ్లిపందిరి అనే విభాగమున్నదిగానీ, విడిపోయే విభా గము అనిలేదే, " అన్నాడు.

" యెట్లా విడిపోవాలో చాతగావటం లేదు. యేదైనా సుగమమైనమార్గం చూపుతారేమో ననే ఆశతో వచ్చాము. " అన్నదిస్త్రీ

" లావున్నదే ! " అని ఆశ్చర్యం వెల్లడించాడు శాస్త్రి

" అది మాకువర్తించదు. మొదటినుండీ మాకుఅదినిరుప యోగమే. పనీ బడలేదు. "

" శాస్త్రంలో, విడిపోమనే, లేక విడదీసే మంత్రాలులేవే. ఒకవేళ యెక్కడనానా వున్నాయేమో ! నేను వాటిని గురువు ముఖతః నేర్వలేదు. తంతురాదు. అసలు అవుద్దేశ మెందుకు

కలిగిందో తెలుసు కుందాము. అది ధర్మబద్ధంగా తప్పనిసరిగా వుంటే ముగ్గురం కలిసి మార్గం వెతుకుదాము."

"మొదటి పాయింట్, నిర్మోహి అయినట్లా, దీనిమీద యిచ్ఛలేనట్టూ, ఐ ఓన్లీ వాంట్ టు బియెలైవ్" అంటాడుగానీ వృద్ధుడూ, పెద్దమనిషీనూ చూస్తే చాలాఅధికారం కావాలి. వద లడు, ఒక విధంగా నియంతే. నా ఆలోచనలూ, ఆశయాలూ యెప్పటి కప్పుడు, డస్టర్‌పెట్టి నల్లబల్ల తుడిచేసినట్లు తుడిచేసి నాకర్తవ్య మేమిటో చెప్పి, తన బుర్రలోని ఆలోచనలన్నీ నా బుర్రలోకి సరఫరా చేస్తాడు. నా స్వాతంత్ర్యం నాకు కావాలి అన్నిటిలో తలదూరుస్తూ విసిగిస్తాడు. పాప్యులిస్ట్. యేదైనా చెవుతుంటే చెవిటివానిలాగా చూస్తాడు. పిల్లలకు రెక్కలు రావా అని ప్రస్తాయించాను. ఆ పని అయిపోయింది. మానసికమైన స్వేచ్ఛన్నా కావాలి. దైహికమైన స్వేచ్ఛ అసాధ్యంగా కన బడు తున్నది.

"దయగల పీఠాధిపతిని చూడనా? సన్యాసాశ్రమం లోకి పోరాతా?" మళ్లా హాస్యంలోకి పోయాడు బ్రహ్మయ్య శాస్త్రి.

స్త్రీ నవ్వుతూ అన్నది. "దొంగలాగా గృహస్థాశ్రమం లోకి వెళ్లాను. దొంగగృహిణి నయాను. గృహిణీ గృహదేవతా అనేదే నాకు వర్తించలేదు. అణకువ లొంగిపోవటం, బ్రహ్మ రథం పట్టటం, మర్యాదలు చెల్లించటంతో కాలం దొర్లింది. అలాగే యీపెద్దమనిషి నన్ను దొంగ సన్యాసిని చేయగలడు. ఆస్తోమతున్నదాయనకు. దేవునికన్ను గొప్పగలనని అనుకుం టాడు. సన్యాసంఅన్నమాట. ఇప్పించగలిగితే ఆయనకిప్పిం

చండి. నేను సాధారణ వ్యక్తిలాగా వుండగలను. నిబ్బరంగా అన్నది.

పెద్దమనిషివంక, ' కావాలా ? అన్నట్టూ యేమంటావూ? అన్నట్లు చూశాడు శాస్త్రిగారు.

పెద్ద మనిషి విశాలంగా అందంగా నవ్వాడు.

" యెట్లా యిప్పిస్తారు. నాకు దేముడు లేడు. జంధ్యం లేదు. మతం లేదు. మంత్రాలూ, తంతులూ నన్నేమీ చేయ లేవు. జుట్టు వూడింది. పళ్ళు వూడిసై, బొట్టులేదు. నేను ఒం టరి తనాన్ని మెచ్చను. గుడికి వెళ్ళను, ఏకాంతం భరించ లేను. చుట్టూ మనుషులుండాలి. వాళ్ళెటువంటి వారైనా నేను యెంజాయ్ చేయగలను. వాళ్ళు నన్నేమీ చేయలేరు. ఈ ప్రపంచం ఆనందమయం. అధికారమూ హోదా, డబ్బూ యింకా ఆనందమిస్తాయి, కాని కొన్ని యిబ్బందులు తెచ్చి పెడతాయి. " అన్నాడు నిదానంగా

" మీ యిద్దరిభాషా నాకుబాగా అర్థమైంది. నాలుగు రకాల సన్యాసాలున్నాయి. సరస్వతి, ఆనంద, కుమారగిరి స్వామి అని వాటిపేర్లు. వాటిల్లోమీకు కుమారగిరి అనేది బాగా నప్పుతుంది. " అని భావగర్భితంగా చెపుతూ నవ్వాడు బ్రహ్మయ్య.

" నేను తంతు ఒప్పుకోనుగదా. చేసుకోనుగదా. యెలా యిప్పిస్తారు ? " అనడిగాడు పెద్దమనిషి.

" అన్నిటికీ పద్ధతులున్నాయి. మార్గాలున్నాయి. మీరు

దైహికంగా వృద్ధు లైనారుగానీ బాలునిలాగే మాట్లాడుతూ నవ్వుతున్నారు. ఆ పెళ్ళిపందిరి ధర్మమాఅని పెళ్లితంతులు రక రకాలుగా మారాయి.

ఒక దంపతులు కాగోరినవారు గౌరిపూజవరకు శాస్త్రం పాటించి, వెంటనే సివిల్ మారేజ్ అందుకుని పూర్తి చేసి గృహ స్త్రాశ్రమంలోకి వెళ్లిపోయారు. మ్యూచువల్ వెడ్డింగ్ కూడా చేసుకుంటున్నారు. వయః పరిమితిలేదు. వర్ణభేదంలేదు. మతభేదం లేదు. అని నవ్వుతూ చేయిఆడిస్తున్నాడు శాస్త్రి.

గభీమని స్త్రీలేచ చేతులూపుతూఅదే శాస్త్రి గారూ యీ నియంత జరువుకున్న వెడ్డింగ్. రాముడు సీతని పరిత్యాగం చేసి, "సీతా! నువ్వు నన్ను అర్థం చేసుకోవాలి. నాకు నీమీదయెటువంటి అపోహ లేదు. ప్రజల మెప్పుకోసం త్యజించాను. నే ఆదర్శ పురుషిడిని కావాలి." అని చెప్ప మన్నాడట. లక్ష్మణుడు సీతతో చెప్పాడు. అలాదే యీనియం తను నేను అర్థం చేసుకుంటూ, కాలంగడిపి, అట్టడుగున యె క్కడో నాపై గౌరవమున్నదని ప్రజలు అంటె బంధువులను ప్లీజ్ చేయాలని. మధ్యమధ్య త్యజిస్తాడుగాని, మళ్లా వైకుం ఠానికి తీసుకుపోతాడుగదా అని, యీ అవతార అదర్శ నియం తనే ఆరాధిస్తూ నమ్మకంగా వుండాలిట. నేనూ సీతాదేవినే శాస్త్రిగారూ! లంకంత యింట్లోవుంచి, తాను బడిలిఅయి వెళ్ళి పోతే రాక్షసస్త్రీలవంటి పనివారు నన్ను హింసించగా భరిం చాను." అని ఆయాసపడి కూచున్నది.

అ స్త్రీ ఆవేశం చూసి వారిద్దరూ నవ్వారు.

శాస్త్రిగారందు కున్నాడు. పొలిటికల్ వెడ్డింగ్స్, పాలాల పెళ్ళిళ్లు జోరుగా జరిగాయి. ఒకదేశంలో బహుశా బర్మాయేమో అబ్బాయీ అమ్మాయి, పెద్దలతోచెప్పి విడిగా ఒక యింట్లో నాలోజులు కలిసిగడిపివస్తే పెళ్లి చేసుకున్నారని అంగీకరిస్తారుట. ఇంకేం తంతుబుండదు. జాతిభేదం, దేశంభేదం, లేవుట.

“ నాకు తెలుసుకోవాలని వున్నది. సన్యాసివంటిసన్ను గృహస్తునెలా చేస్తారు. ” పెద్దమనిషి గడుసుగా అడిగాడు.

మొదట పుట్టినట్లు, బొడ్డుకోసి తల్లినుండి విడదీసినట్లు, తతంగం, మంత్రాలూ, జలకాలాడించడం, తర్వాత పద కొండవరోజున పుణ్యావచనం, మొలతాడు, నామకరణ తతంగం, మంత్రాలూ, తర్వాత ఒడుగూ, గాయత్రీ మంత్రోపదేశం, తర్వాత పెళ్లితంతూ. ” అని శాస్త్రి నవ్వు తున్నాడు. మధ్యమధ్య అభినయం పట్టుకున్నాడు.

“ నేను చేసుకోను గదా ! ” అడ్డుపుల్ల వేశాడు.

“ చెప్పానుగా, వుత్తుత్తి పెళ్ళి జరుగుతున్నదనే, నేనేం మంత్రాలు చదువుతున్నానో మీకెలా తెలుస్తుంది ? అన్నీ గడగడా, యితరభాషలుగూడా కలిపి చదివేస్తే, అవి తద్దినం మంత్రాలో, పెళ్లిమంత్రాలో తెలుసుకోలేరు. షష్టిపూర్తి మహోత్సవంలో దంపతులకు పెళ్లితంతు నాటక మాడుతారు. ఇదీ అంతే ” “ ఒకగొప్పనటుడు, ఖ్యాతి పొందినవాడు టీనేజర్సు అమ్మాయిలనే లైక్‌చేసేవాడుట. వాళ్ళపిచ్చిమాటలూ పిచ్చి వూహలూ అయన కానంద మిచ్చేవిట, అలాగమీరు, వుత్తుత్తి

పెళ్ళిచేసుకుని పెంచిపెద్దచేయండి. ఆ నియంతృత్త్వం వదులు తుంది. మునిమనుమరాలు అయ్యే వయసుగలపిల్ల రెడీగా వున్నది. రంభే అనుకోండి. రెండుకళ్లూ మెల్ల అయితేనేం గాక, నత్తి అయితేనేం గాక. " అని శాస్త్రి గారంటుంటే పెద్ద మనిషి నవ్వుతున్నాడు.

" అమ్మా ! " అని శాస్త్రి వృద్ధురాలివంక చూశాడు,

" నాసంగ నేను చూసుకోగలను శాస్త్రిగారూ ! ఫీజు యెంత ? " అంటూలేచింది.

" ఇవాల బ్రహ్మానందం కలిగిందమ్మా. సత్యమేదో కలకి కట్టింది. దైవదర్శన మైనట్లున్నది. అదే ఫీజు. " అని లేచి పంపేశాడు వృద్ధులను.

(((०)))